# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 284 | హైదరాబాద్ | సోమవారం | 31-03-2025 | పేజీలు: 08



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459






# ఇది పేదల పథకం

ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఈ పథకం తీసుకొచ్చామన్నారు

అద్భుతమైన పథకం రూపొందించిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు

సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది

# ఈ ఏడాది కేసీఆర్ కు శుభసూచికమే

రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్ దే విజయం

పంచాంగ కర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి

తెలంగాణ భవన్ లో పంచాంగ శ్రవణం

కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు



'ఉగాది అంటే కష్టసుఖాల కలయిక'

రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

# ప్రతి మహిళలో తల్లిని చూడాలి

బీజేపీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం

ప్రపంచానికి దిశా నిర్దేశనం స్థాయిలో భారత్

ప్రతి మహిళలో తల్లిని చూడాలనే జ్ఞానం పెరుగుతుంది



ఎంఐఎంను గెలిపించడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్

# పోటీ చేయడం లేదు..

హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుంది





మావోయిస్టులను

# కగార్.. కంగారు పెట్టేస్తుందా..?

ఏడాది కాలంలో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బలు

ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ దిగిన పదుల సంఖ్యలో మావోలు మృతి

కేంద్ర మంత్రి బండి సంజయ్ పై

# మంత్రి సీతక్క ఫైర్

బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో బండి సంజయ్ చెప్పాలి

2013లో ఆహార భద్రత చట్టాన్ని తెచ్చిందే కాంగ్రెస్



# ఆర్ఎస్ఎస్ ఒక మహావృక్షం



దేశ అజరామరమైన సంస్కృతికి ప్రతీక

ఆర్ఎస్ఎస్ వలంటీర్లు నిస్వార్థ సేవకులు

జాతీయ చైతన్యాన్ని కాపాడమే సంఘ్ ఆదర్శాలు

ప్రధాని అయ్యాక తొలిసారి ఆర్ఎస్ఎస్ హెడ్క్వార్టర్స్‌కు మోదీ

అంబేద్కర్ 'దీక్షభూమి'ని సైతం సందర్శించిన ప్రధాని

ఈ నేల సామాజిక న్యాయానికి చిహ్నమంటూ పొగడ్తలు

అభివృద్ధి కార్యక్రమాల కోసం నాగ్‌పూర్‌లో మోదీ పర్యటన

02

# ఈ ఏడాది కేసీఆర్ కు శుభసూచికమే

- రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్ దే విజయం
- పంచాంగ కర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి
- తెలంగాణ భవన్ లో పంచాంగ శ్రవణం
- కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు



**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ఈ సంవత్సరం ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయమని పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. కేసీఆర్‌కు ఈ ఏడాది సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షత్రం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేష లగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు

బీఆర్ఎస్ పార్టీది ధనుస్సు రాశి అని చెప్పారు. ఈ ఏడాది పార్టీపై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి అని చెప్పారు. ఈ రాశికి ఆదాయం 14, వ్యయం 2 రాజపూజ్యం 6, అవమానం 6గా ఉంటుందని తెలిపారు. అయితే ఇన్ని రోజులు మంచి స్థితిలో ఉన్న బృహస్పతి మే 14 రోజున స్థాన చలనం చెందుతాడని చెప్పారు. అప్పటి నుంచి పదవీ గండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

# ఎంఐఎంను గెలిపించడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు..

**హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుంది**



**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):**

హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. మజ్లిస్ ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి వెనుకంజ వేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ కు అత్యధిక మంది కార్పొరేటర్లున్నా ఎందుకు పోటీ చేయడం లేదు? అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీలో బీజేపీకి సరిపడా బలం లేకపోయినా లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నామని తెలిపారు. మజ్లిస్ ను గెలిపించేందుకు కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉండాలనుకుంటోందని అన్నారు. దమ్ముంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను నిలబెట్టి వేర్వేరుగా పోటీ చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు.


## కేంద్ర మంత్రి బండి సంజయ్ పై
# మంత్రి సీతక్క ఫైర్

- బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో బండి సంజయ్ చెప్పాలి
- 2013లో ఆహార భద్రత
- చట్టాన్ని తెచ్చిందే కాంగ్రెస్

**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):**

కేంద్ర మంత్రి బండి సంజయ్ పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 12 ఏళ్లలో సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదో బండి సంజయ్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలన్న బండి సంజయ్ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని సీతక్క అన్నారు. 2013లో ఆహార భద్రత చట్టాన్ని తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని సీతక్క స్పష్టం చేశారు. బండి సంజయ్ కి గుర్తింపు సమస్య ఉంది. కాంగ్రెస్ పార్టీని తిడితే గుర్తింపు వస్తుందని బండి సంజయ్ ఆలోచన అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని బీజేపీ చూస్తుంది. ప్రజలకు తినడానికి లేని రోజుల నుండి.. ఈరోజు సన్నబియ్యం ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని సీతక్క వెల్లడించారు.





# 'ఉగాది అంటే కష్టసుఖాల కలయిక

**రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**



**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో ఊరూర శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశలు కోటి ఆకాంక్షలతో మొదలైన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ సకల విజయాలు కలగాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఉగాది అంటే షడ్రుచుల వేడుక, ఉగాది అంటే కష్టసుఖాల కలయిక. ఉగాది అంటే పంచాంగ శ్రవణాలు.. ఉగాది అంటే తరాలు మారినా.. తరగని సంప్రదాయాలు.. ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే.. ఆటుపోట్లను సమానంగా స్వీకరించాలనే తాత్వికతను బోధించే గొప్ప పండుగ.. మన ఉగాది కొత్త ఆశలు.. కోటి ఆకాంక్షలతో.. మొదలైన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సకల విజయాలు కలగాలని కోరుకుంటూ.. రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులందరికీ.. హృదయపూర్వకంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు జై తెలంగాణ అంటూ కేటీఆర్ రాసుకోచ్చారు.

# ఆర్ఎస్ఎస్ ఒక మహావృక్షం

- దేశ అజరామరమైన సంస్కృతికి ప్రతీక
- ఆర్ఎస్ఎస్ వలంటీర్లు నిస్వార్థ సేవకులు
- జాతీయ చైతన్యాన్ని కాపాడమే సంఘ్ ఆదర్శాలు
- ప్రధాని అయ్యాక తొలిసారి ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్‌కు మోదీ
- అంబేద్కర్ 'దీక్షభూమి'ని సైతం సందర్శించిన ప్రధాని
- ఈ నేల సామాజిక న్యాయానికి చిహ్నమంటూ పొగడ్తలు
- అభివృద్ధి కార్యక్రమాల కోసం నాగ్‌పూర్‌లో మోదీ పర్యటన

**నాగ్‌పూర్ మార్చి 30(ప్రజాక్షేత్రం):**

దేశ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన 11 ఏళ్ల తర్వాత తొలిసారి ఆదివారం నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని నరేంద్ర మోదీ సందర్శించారు. మరణమంటూ లేని భారతదేశ సంస్కృతికి ప్రతీక అని, ఒక మహావృక్షం లాంటిదని ఆర్ఎస్ఎస్‌ను ఈ సందర్భంగా మోదీ అభివర్ణించారు. బీజీ షెడ్యూల్ మధ్య ఆదివారం తెల్లవారుజామున ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన ఆయన, సంఘ్ వ్యవస్థాపక పితామహుడైన డాక్టర్ హెడ్గేవార్ స్మృతి మందిర్‌ను సందర్శించి నివాళులు అర్పించారు. ఆర్ఎస్ఎస్ మాజీ చీఫ్ మాధవ్‌రావు గోల్వాల్కర్ పేరు మీద నిర్మించ తలపెట్టిన 'మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్'కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఐ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్ విస్తరణలో భాగంగా దీనిని నిర్మిస్తున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956లో బౌద్ధమతం స్వీకరించిన స్థలం 'దీక్షభూమి'ని కూడా ఆయన సందర్శించారు. కాగా, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన రెండవ సిట్టింగ్ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ నిలిచారు. అంతకుముందు అటల్ బిహారీ వాజ్‌పేయి 2000వ సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.

**ఆర్ఎస్ఎస్ ఒక మహావృక్షం**

మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్‌కు శంకుస్థాపన తర్వాత మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ ఆర్ఎస్ఎస్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన స్వచ్ఛంద సేవకులు అని కొనియాడారు. దేశంలోని వివిధ రంగాలలో, ప్రాంతాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని మెచ్చుకున్నారు. "భారతదేశ అజరామరమైన సంస్కృతి, ఆధునికీకరణ ప్రతీక ఆర్ఎస్ఎస్. సంఘ్ ఒక మహావృక్షం. జాతీయ చైతన్యాన్ని కాపాడమే ఆర్ఎస్ఎస్ ఆదర్శాలు, సూత్రాలు. ఈ మహావృక్షం సాధారణమైనది కాదు. సేవకు పర్యాయపదం. గత 100 ఏళ్లలో సంఘటన్, సమర్పణ్‌తో ఆర్ఎస్ఎస్ చేసిన 'తపస్య' ఫలితాలు చూపింది. దేశం 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకెళుతోంది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన 100 ఏళ్ల తర్వాత, ఆర్ఎస్ఎస్ మరో మైలురాయిలోకి అడుగుపెడుతుంది. 2025 నుంచి 2047 మధ్య కాలం దేశానికి ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే పెద్ద లక్ష్యాలు మన ముందు ఉన్నాయి. తదుపరి 1,000 సంవత్సరాల అభివృద్ధి, ప్రగతికి మనం పునాది రాయి వేయాలి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశం ఈ ఏడాది 75



రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకుంటోందని, ఆర్ఎస్ఎస్ 100వ వార్షిక ఏడాదిని జరుపుకుంటోందని మోదీ ప్రస్తావించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన భగవత్ మాట్లాడుతూ, మాధవ్ నేత్రాలయం అనేక సంవత్సరాలుగా ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న నిస్వార్థ సేవ అనే సిద్ధాంతం నుంచి ప్రేరణగా పొంది ఈ ఇన్‌స్టిట్యూట్‌ను నడిపిస్తున్నట్టు ఆయన వ్యాఖ్యానించారు.

**దీక్షభూమి.. సామాజిక న్యాయానికి ప్రతీక**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధమతం స్వీకరించిన 'దీక్షభూమి'ని సందర్శించిన మోదీ, ఈ నేల సామాజిక న్యాయానికి, అణగారిన వర్గాలకు సాధికారతకు చిహ్నమని అభివర్ణించారు. అంబేద్కర్ కలలుగన్న భారతదేశాన్ని సాకారం చేసుకోవడానికి మరింత కష్టపడి పనిచేయడానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. అభివృద్ధి చెందిన, సమగ్రమైన భారతదేశాన్ని నిర్మించడమే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని మోదీ అన్నారు. దీక్షభూమిలోని అంబేద్కర్ స్థూపానికి మోదీ నివాళులు అర్పించారు. సందర్శకుల డైరీలో హిందీలో మోదీ తన సందేశాన్ని రావారు. నాగ్‌పూర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు సంబంధించిన పంచతీర్థాలలో ఒకటైన దీక్షభూమిని సందర్శించే అవకాశం లభించడం తనకు లభించడం చాలా ఆనందంగా ఉందని మోదీ వ్యాఖ్యానించారు. ఇక్కడి పవిత్ర వాతావరణంలో అంబేద్కర్ చాటి చెప్పిన సామాజిక సామరస్యం, సమానత్వం, న్యాయం అనే సూత్రాలను అనుభూతి చెందవచ్చని అన్నారు. కాగా, 2017లో తొలిసారి దీక్షభూమిని ప్రధాని మోదీ సందర్శించారు. కాగా, నాగ్‌పూర్‌లోని సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్‌కు చెందిన మందుగుండు సామగ్రి సౌకర్యాన్ని కూడా మోదీ సందర్శించారు. ఆయుధరహిత వైమానిక వాహనాల ఎయిర్‌స్ట్రిప్, మందుగుండు సామగ్రిని పరీక్షించే సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాని మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఉన్నారు.

# ఇది పేదల పథకం

- ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఈ పథకం తీసుకొచ్చామన్నారు
- అద్భుతమైన పథకం రూపొంచించిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు
- సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది

**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):**



తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఈ పథకం తీసుకొచ్చామన్నారు. అద్భుతమైన పథకం రూపొంచించిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు.. భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన చరిత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లాది.. పౌరుషాల గడ్డ నల్లగొండ జిల్లా.. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పినట్టే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చారు.

నల్లగొండ జిల్లా తీర్పు, ప్రజా తీర్పుగా గుర్తిస్తారు. 25 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది, ఇందిరమ్మది.. రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఆ బియ్యాన్ని 10 రూపాయలకు అమ్ముకుంటున్నారు.. మిల్లర్లు ఆ బియ్యాన్ని కొని ప్రభుత్వానికి అమ్ముతున్నారు.. మిల్లర్ల మాఫియా చేతుల్లోకి దొడ్డు బియ్యం వెళ్ళడం వల్ల 10 వేల కోట్ల నష్టం జరుగుతుంది.. మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించటం లేదు.. ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందిగా అమలు చేస్తాం.. బీఆర్ఎస్ ఎందుకు సన్న బియ్యం ఇవ్వలేకపోయింది.. కేసీఆర్ తన ఫామ్ హౌస్ లో వరి సాగు చేసి.. రాష్ట్ర ప్రజలను మాత్రం వరి సాగు వద్దు అన్నారు.. సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది.

ఎవర సీఎంగా ఉన్నా, ఏ ప్రభుత్వం వచ్చినా సన్న బియ్యం పథకం ఆపలేరు. రాష్ట్రంలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..10ఏళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ SLBC నీ నిర్లక్ష్యం చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి కొట్లాడితె slbc ప్రాజెక్ట్ వచ్చింది.. నల్లగొండ జిల్లా మీద కోపంతోనే జిల్లా సాగు నీటినీ నిర్లక్ష్యం చేశారు.. కాళేశ్వరం ప్రపంచంలో 8వ వింత కాదు.. ఏకైక వింత.. మీకు ఉరి వేసినా తప్పులేదు.. నా సంకల్పం మంచిది కాబట్టి నా జిల్లా ప్రజలు ఆశీర్వదించారు.. ప్రజలు mp గా గెలిపించాను... Pcc అధ్యక్షుడిని అయ్యాను.. రైతుల గుండెల్లో ఇందిరమ్మ, సోనియమ్మ పేరు నిలిచిపోయేలా పని చేస్తాం.. ఉత్తమ్ అడిగినవి అన్ని మంజూరు చేస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు.

# ప్రతి మహిళలో తల్లిని చూడాలి

- బీజేపీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం
- ప్రపంచానికి దిశా నిర్దేశనం స్థాయిలో భారత్
- ప్రతి మహిళలో తల్లిని చూడాలనే జ్ఞానం పెరుగుతుంది

**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):**



బీజేపీ కార్యాలయంలో సూర్యనారాయణ మూర్తి పంచాంగ శ్రవణం చేశారు. ప్రపంచానికి దిశా నిర్దేశనం చేసే శక్తి భారత దేశానికే ఉందన్నారు. ప్రతి మహిళలో తల్లిని చూడాలనే జ్ఞానం అందరిలో పెరుగుతుందని తెలిపారు. ప్రభలమైన మార్పులు దేశంలో చోటు చేస్కోబోతున్నాయని.. పాడి పంటలతో దేశం, ప్రతి గ్రామం పరిడవిల్లుతుందని చెప్పారు. కాంతిని పూజించడంలో ఆనందించేవారు భారతీయులని.. భారతదేశాన్ని రక్షించే రాజకీయ పక్షం బీజేపీ అని వెల్లడించారు. భారతీయ జనతా పార్టీలో భా అంటే కాంతి అన్నారు.. ప్రపంచ దేశాల్లో పెద్ద పెద్ద ప్రమాదాలు వస్తున్నాయని హెచ్చరించారు. అలాంటి వాటన్నింటిని చెప్పే చిన్న పుస్తకమే పంచాంగమని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలకు దిశానిర్దేశం చేసే శక్తి భారత్ కే ఉందన్నారు.. జూలై చివర, ఆగస్టులలో విశేష వర్షాలు కురుస్తాయి వెల్లడించారు. వర్షాలు కురిసి ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉంటాయని.. కొద్దిపాటి ఇబ్బందులు విద్యార్థులకు వస్తాయన్నారు. జూన్, జులై, నవంబర్, డిసెంబర్, జనవరి నెలలతో పాటు ఫిబ్రవరి 17 వరకు ముహూర్తాలు ఉండవని చెప్పారు. మహిళలకు ఈ ఏడాది బీజేపీ పెద్దపీట వేస్తుందని.. ప్రపంచ దేశాలకు భారత్ దేవాలయం అవుతుందని సూర్యనారాయణ మూర్తి వెల్లడించారు.

పంచాంగ శ్రవణం కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. "సూర్యనారాయణ మూర్తి పంచాంగ పఠనం విన్నాం. హిందువుల ప్రతి పండుగలో సైన్స్ ఉంటుంది, సందేశం ఉంటుంది. కులాలకు అతీతంగా, ధనిక పేద తేడా లేకుండా అందరూ సంతోషంగా జరుపుకుంటాం. వచ్చే ఉగాది వరకు దేశం మరింత సస్యశ్యామలం కావాలని, దేశ ప్రతిష్ట మరింత పెరగాలని, మోడీ నాయకత్వంలో అన్ని రంగాల్లో దేశం ముందుకు వెళ్ళాలని, ప్రకృతి వైపరిత్యాలు లేకుండా ఉండాలని కోరుకుంటున్న.. బీజేపీ నీ మరింత పటిష్టం చేసుకోవడానికి ప్రతిజ్ఞ తీసుకోవాలి. రాష్ట్ర, జాతీయ కమిటీ లు త్వరలోనే వస్తాయి.. బీజేపీ ఇంకా విస్తరించాల్సిన అవసరం ఉంది." అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలందరికీ బీజేపీ, మోడీ తరపున ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# మావోయిస్టులను కగార్..
# కంగారుపెట్టేస్తుందా..?

- ఏడాది కాలంలో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బలు
- ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ దిగిన పదుల సంఖ్యలో మావోలు మృతి

**నేషనల్ బ్యూరో, మార్చి 30(ప్రజాక్షేత్రం):**



దండకారణ్యంలో ఏం జరుగుతుంది.. దండకారణ్యం మొత్తాన్ని కూడా భద్రతా బలగాలు ఖాళీ చేయిస్తున్నాయా.. మావోయిస్టుల పట్టు బిగిస్తున్నారా లేక సడలిస్తున్నారా అర్థం కాని పరిస్థితి.. దండకారణ్యం మొత్తం కూడా ఇప్పుడు భద్రత బలగాల చేతుల్లోకి వెళ్ళిపోతుందా? దండకారణ్యం భూభాగంలోకి అడుగుపెట్టడానికే జంకిన బలగాలు ..ఇప్పుడు దాన్ని స్వాధీనం చేసుకోబోతున్నాయా... దండకారణ్యంలో ఎందుకు మావోయిస్టు పట్టు కోల్పోతున్నారు.. అసలు దండకారణ్యంలో ఏం జరుగుతుంది ..ఏడాది కాలంలో మావోయిస్టులు పూర్తిగా పట్టుకోల్పోయారా? ఏడాది కాలంలో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బలు తగిలాయి..

ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ దిగిన పదుల సంఖ్యలో మావోలు మృతి చెందుతున్నారూ.. చత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న ఎన్కౌంటర్లలో భారీ ఎత్తున మావోయిస్టు నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఈ సంవత్సరం జూలై నాటికి మావోయిస్టులను దండకారణ్యం నుంచి కాళీ చేయిస్తామని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది ..ఆ దిశలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యిందా.. అసలు ఆపరేషన్ కగార్ ఏం చేస్తుంది? మావోయిస్టులను కగార్ ..కంగారు పెట్టేస్తుందా ఇలాంటి ప్రశ్నలకు జవాబులు లేవు కానీ మావోయిస్టు మాత్రం కోలుకోలేని విధంగా దెబ్బతింటున్నారు..

మావోయిస్టులకు అత్యంత పట్టు ఉన్న ప్రాంతం దండకారణ్యం.. ఈ ప్రాంతంలోకి పోలీసులు భద్రత బలగాలు వెళ్లాలంటే చాలా యాతన పడాల్సి వచ్చేది.. చివరికి దండకారణ్యం కొంత భాగం ఉన్న ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో పోలీసులు ఆమెరకు సక్సెస్ అయ్యారు.. దండకారణ్య అడుగు భాగంలో ఉన్న ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుంచి మావోయిస్టును పూర్తిస్థాయిలో ఏరి వేశారు.. ఈ ప్రాంతం నుంచి మావోయిస్టును తరిమి వేశారు.. మళ్ళీ ఈ ప్రాంతంలోకి రాకుండా అక్కడ విపరీతమైన అభివృద్ధి పనులు చేసి పెట్టారు. అయితే ఇప్పుడు చత్తీస్ ఘడ్ లోని బీజాపూర్ సుకుమా ఒడిస్సా లోని రాయపూర్ కి అతి సమీపంలో మావోయిస్టు క్యాంపులు విపరీతంగా ఉన్నాయి.

అయితే ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టును ఏడాది జూలై లోపు పూర్తిస్థాయిలో ఏరివేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.. ఈ నేపథ్యంలోనే పెద్ద ఎత్తున భద్రతా బలగాలను మోహరించింది.. మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలన్న కృతనిశ్చయంతో భద్రతా బలగాలు ముందుకు సాగుతున్నాయి ..ఒకప్పుడు మావోయిస్టులకు అత్యంత పట్టున్న ఈ ప్రాంతంలో ఇప్పుడు భద్రతాబలగాలు పాగా వేశాయి.. మావోయిస్టులు ఎటు వెళ్లడానికి ప్రయత్నం చేసిన కూడా భద్రత బలగాలకు చిక్కిపోతున్నారు.. అటవీ ప్రాంతం నుంచి బయటికి వెళ్లే ప్రయత్నం చేస్తుంటే ఎన్కౌంటర్లు జరుగుతున్నాయి.. ఈ ఎదురుకాల్పులో మావోయిస్టులు ప్రత్యేక పరిస్థితులను ఎదురుకోవాల్సి వస్తుంది.

గత సంవత్సరకాలంలో ఎక్కడ ఎప్పుడు ఎన్కౌంటర్ జరిగిన అక్కడ పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు.. కనీసం 10 నుంచి 30 మంది మావోయిస్టులు భద్రతా బలగాల చేతుల్లో మృత్యువాత పడుతున్నారు. ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 90 రోజుల్లో 100 మంది మావోయిస్టులు చనిపోయారు.. ఇది చరిత్రలో ఎప్పుడు జరగని కనీ, విని రీతిలో ఎన్కౌంటర్లో మావోయిస్టులకు ప్రాణ నష్టం జరిగింది.. ఇంతటి భారీ నష్టాన్ని మావోయిస్టులు ఎప్పుడు కూడా చూడలేదు. అయితే మావోయిస్టు మరోవైపు మావోయిస్టులనేతలు కూడా మృత్యువాత పడుతున్నారు ఈ మూడు నెలల కాలంలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతలను కోల్పోవలసి వచ్చింది.



# ఈద్గాల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ జానకి

**మహబూబ్ నగర్ మార్చి 30(ప్రజాక్షేత్రం):** సోమవారం నిర్వహించనున్న రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ డి.జానకి తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఆమె పోలీస్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేసి మాట్లాడారు. పోలీసులు 24 గంటలు విధుల్లో ఉంటారని,ప్రజలు ఆందోళనలకు గురికావద్దని తెలిపారు. ముఖ్యంగా పండుగ సందర్భంగా నమాజులు నిర్వహించే ఈద్గాల వద్ద అదనపు పోలీస్ బలగాలు మోహరించామని తెలిపారు. ట్రాఫిక్ కట్టడి,హంగామా లేని పండుగను జరుపుకునేందుకు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. సీసీ టీవి కెమోరాలతో పర్యవేక్షణ, క్యూఆర్టీ(క్విక్ రియాక్షన్ టీమ్స్),మున్సిపల్,రెవెన్యూ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ కంట్రోల్ రూంను సంప్రదించాలని ఆమె ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## నల్ల బెలూన్లను గాల్లోకి వదిలి వినూత్న నిరసన తెలిపిన వికలాంగులు.

**చివ్వేంల,మార్చి 30(ప్రజాక్షేత్రం):** అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని చిన్న చూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో నేడు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించడానికి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పర్యటనకు రావడాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ పక్షాన తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.ఆదివారం సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నిరసిస్తూ చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ లతో కలిసి నల్ల బెలూన్లను గాల్లోకి ఎగరవేసి వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రాష్ట్రంలో సకలాంగులకే ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తూ సకలాంగుల సంక్షేమానికే పాటుపడుతూ రాష్ట్రంలో అట్టడుగున ఉండి దుర్భర జీవితాలు గడుపుతున్న 30 లక్షల మంది వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ అడుగడుగున వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తున్నారని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పింఛన్లను అదే నెల నుంచి రూ.6000 కు పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి వికలాంగులను రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని వికలాంగుల సమాజాన్ని నమ్మించి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి వికలాంగుల ఓట్లతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి నేటికీ 15 నెలలు పూర్తి కావస్తున్న వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని విస్మరిస్తున్న తీరు బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత మార్గంలో ఉద్యమాలు చేస్తున్న తమపై అక్రమ కేసులు పెడుతూ అక్రమ అరెస్టు చేస్తూ అక్రమ నిర్బంధాలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ముఖ్యంగా ముఖ్యమంత్రి కి తమ బాధలు చెప్పుకునేందుకు హుజూర్ నగర్ వెళ్లి వినతి పత్రం సమర్పించాలని భావించిన తమ సంఘం నేతలను అర్ధరాత్రి ముందస్తు అరెస్టుల పేరిట అరెస్టు చేసి వికలాంగుల ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరు మార్చుకొని వెంటనే ఎన్నికల సమయంలో వికలాంగుల సమాజానికి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు రాష్ట్రంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్రంలో వికలాంగుల పింఛన్లను 6 వేలకు వితంతువుల వృద్ధుల బీడీ కార్మికులు గీత కార్మికుల పింఛన్లను నాలుగువేలకు పెంచాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పెంచకుండా వెనకడుగు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హామీల అమలు సాధనకై పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్,పబ్బు వెంకటమ్మ,ఆదయ్య,ముత్తమ్మ,రాములమ్మ, సత్యనారాయణ,సక్కుబాయమ్మ, పద్మ,లక్ష్మి,షేక్ లతీఫ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి:పాస్టర్ బి.సామ్యేల్

**చివ్వేంల,మార్చి 30 (ప్రజాక్షేత్రం):** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని, పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల ఆదివారం చివ్వేంల మండల కేంద్రం లో మన్నా చర్చిచివ్వేంల పాస్టర్ బీ. సామ్యేల్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.శాంతి ర్యాలీలో పాస్టర్ బి. సామ్యేల్,పాస్టర్ రాజేష్ (హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి),పాస్టర్ రవి కుమార్ (పరిశుద్ధ ప్రార్థన మందిరం) పాల్గొని మాట్లాడుతు క్రైస్తవులపై జరిగే అరాచకాలను అడ్డుకట్ట వెయ్యాలని,నీతి న్యాయము, పవిత్రత గురించి ప్రకటించే క్రైస్తవులకు,సంరక్షణ, న్యాయం జరగాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్రైస్తవ విశ్వాసులు,మన్నా చర్చ్ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేటితో ముగియనున్న ఆస్తిపన్ను వడ్డీ రాయితీ: మున్సిపల్ కమిషనర్ గొపు గంగాధర్

**భీంగల్,మార్చి30 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన వడ్డీ రాయితీ గడువు నేటితో ముగియనున్నట్టు మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు.ఆర్థిక సంవత్సరం చివరికి చేరుకోవడంతో ఆదివారం సైతం ప్రత్యేక పన్ను వసూలు బృందంతో కలిసి ఇంటి పన్ను,వ్యాపార పన్నులను వసూలు చేశారు. ప్రభుత్వం ఇంట్రెస్ట్ పై 90 శాతం రాయితీ ప్రకటించిన నేపథ్యంలో చివరి రోజు వరకు ప్రజలు పన్నులు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బకాయి దారులు ప్రభుత్వం కల్పించిన వడ్డీ రాయితీ వెసులుబాటును ఉపయోగించుకుని మున్సిపల్ కు చెల్లించాల్సిన టాక్స్ పే చేయాలని అన్నారు.పన్నులు చెల్లించడం ద్వార పట్టణం అభివృద్ధి చెందడానికి దోహద పడిన వారు అవుతారన్నారు. ఆదివారం అంజుమన్ కమిటీ తో పాటు ఇతర వర్గాల వారినుండి రూ 2లక్షల 50 వేయిల పన్నులు సేకరించారు.ఈ కార్యక్రమంలో పన్ను ప్రత్యేక వసూలు బృందం ,మున్సిపల్ సిబ్బంది మేనేజర్ నరేందర్,ఆర్ఐ రాజేశ్వర్,పల్లికొండ శ్రీధర్, సున్నపు ఓంకార్, నవీన్, రాజేశ్వర్,మాణిక్యం, వెంకటేష్,రాజేందర్, భాను,శ్రీనివాస్ రెడ్డి, కిషోర్,రఘు,కాలిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## శారదా పీఠం అక్రమాలపై ఏపీ డిప్యూటీ స్పీకర్ కు
# వినతి పత్రం అందజేసిన బి.వి.రామ్

- శారదా పీఠం విషయంలో పెందుర్తి తహసిల్దార్ మరో మూడు వారాల గడువుకు అంగీకరించడం పట్ల అభ్యంతరం
- కూటమి ప్రభుత్వంలోనూ అధికారులు అలసత్వంతో వ్యవహరిస్తున్నారని ఆరోపణ



**విశాఖపట్నం,మార్చి 30(ప్రజాక్షేత్రం):** తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలుగు ప్రజలందరికీ విశ్వవసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పర్వదిన సందర్భంగా శాసనసభ ఉపసభాధిపతి రఘురామకృష్ణం రాజును, శాసనసభలో భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును,భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ప్రత్యక్షంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అపూర్వ కలయికకు ఎంవీపీ కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసం వేదిక అయింది.ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఇదే సందర్భంలో చట్ట వ్యతిరేకంగా వ్యవహరించే వారికి ఖచ్చితంగా శిక్షలు పడాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో కూడా అధికారులు తమ విధులను పూర్తిస్థాయిలో నిర్వర్తించడం లేదని విమర్శించారు. ముఖ్యంగా పెందుర్తి లోని ఆక్రమిత భూములలో శారదాపీఠం నిర్మించాలని తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామని, ఈ క్రమంలోనే నేరుగా జిల్లా కలెక్టర్ కు,స్థానిక తహసిల్దార్ కి కూడా ఫిర్యాదు చేశామని ప్రస్తావించారు. అయితే అయితే పెందుర్తి తహసీల్దార్ కూడా పీఠంలో కొంత భూమి ఆక్రమణలు నిజమేనని పేర్కొన్నారన్నారు.ఈ క్రమంలోనే ఇటీవల శారదా పీఠం లో ఆక్రమణలను ఎందుకు తొలగించకూడదో వారం రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని తహసిల్దార్ .. నోటీసులు జారీ చేయడం చేశారన్నారు.అయితే శారదాపీఠం ప్రతినిధులు మాత్రం తమకు ఇంకా మూడు వారాల గడువు కావాలని కోరడం తమకు విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ మాజీ మేయర్ సబ్బం హరి నివాస గృహాలతో పాటు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గీతం విశ్వవిద్యాలయంలో కొంత భాగాన్ని కూడా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే అధికారులు కూల్చివేతలకు పాల్పడ్డారన్నారు.అయితే ఇది కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాబట్టి శారదా పీఠానికి ముందుగా నోటీసులు జారీ చేసిందన్నారు. అయినప్పటికీ మరో మూడు వారాలు గడువు కావాలని పీఠం కోరడం అందుకు.. తహసిల్దార్ అంగీకరించడం సబబు కాదన్నారు. ఏది ఏమైనప్పటికీ శారదా పీఠం అంశాన్ని శాసనసభ ఉపసభాధిపతి రఘురామకృష్ణం రాజు, శాసనసభలో భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి మరోసారి తీసుకువెళ్లామన్నారు.ఈ సందర్భంగా వారు స్పందిస్తూ ఒక రోజు ఆలస్యమైనప్పటికీ చట్టం తన పని తాను చేసుకుపోతుందని వారు పేర్కొన్నారని తెలిపారు.తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కుమార్తె బి.ధన్వి శాసనసభ ఉపసభాధిపతి రఘురామకృష్ణం రాజు కు స్వీట్ తినిపించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి బోడేపూడి దొరబాబు,తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు,సినీ నటుడు ఆర్.వి.వి.సత్యనారాయణ,దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నా మీద ఎన్నో కుట్రలు జరిగాయి:జగ్గారెడ్డి



**హైదరాబాద్, మార్చి 30(ప్రజాక్షేత్రం):** తాను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి తనపై ఎన్నో కుట్రలు జరిగాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి తెలిపారు. తన జీవితంలో జరిగిన అంశాలనే ఈ సినిమాలో చూపిస్తున్నామన్నారు. శ్రీ విశ్వమస నామ ఉగాది పర్వదినం పురస్కరించుకొని బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో ఆయన తన మూవీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం తూర్పు జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తన రాజకీయ జీవిత కథను తానే రాసుకున్నానన్నారు. ఎవరో రాసిన కథల్లో హీరోలు నటిస్తారని.. పోలీసులను కొట్టినట్లు, వాళ్లతో ఫైట్ చేసినట్లు నటిస్తారని ఆయన వివరించారు. కానీ తన నిజ జీవితంలో ఇవన్నీ తాను చేశానని గుర్తు చేసుకున్నారు. ఈ సినిమాలో తన జీవితంలో కొన్ని సంఘటనలు వేరే వాళ్లతో చేస్తూ.. తాను కూడా రోల్ ప్లే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సినిమా కార్యాలయమే ఇకపై తన అడ్డా అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో తాను పోషించిన పాత్ర.. సక్సెస్ ఫుల్ ప్రయాణం సినిమాలోనూ అదే విధంగా ఉంటుందన్నారు. ఇది తన ఒరిజినల్ క్యారెక్టర్ అని ఆయన స్పష్టం చేశారు. పోలీసులను కొట్టినట్లు హీరోలు నటిస్తారని.. కానీ తనవి ఒరిజినల్‌గా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థి నేతగా, కౌన్సిలర్‌గా, మున్సిపల్ ఛైర్మన్‌గా తాను ఎదురుకొన్న కష్టాలు, బాధలు ఇవన్నీ చూపించనున్నారని తెలిపారు. తన రాజకీయ జీవిత కథను తానే రాసుకున్నానన్నారు. స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్టన్ అన్ని తానే రాసుకున్నానని చెప్పారు. అయితే ఓ ఫంక్షన్‌లో ఈ సినిమా డైరెక్టర్ రామానుజం తనను కలిశాడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తాను కొన్ని సంవత్సరాల క్రితం ఒక కథను రాసుకున్నానని.. అందులో మీ పాత్ర ఉండాలనుకుంటున్నానని పేర్కొన్నాడని తెలిపారు. డైరెక్టర్ రామానుజం చెప్పిన పాత్ర తన నిజ జీవితానికి దగ్గరగా ఉండటంతో ఈ సినిమాలో నటించేందుకు ఒప్పుకున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన చూపించిన తన పోస్టర్ తనను అట్రాక్ట్ చేసిందని.. అప్పుడే ఈ సినిమా చేయాలని నిర్ణయం తీసుకున్నానని ఆయన వివరించారు.

## జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉగాది వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చిర్రి బాలరాజు.



**ఏలూరు జిల్లా,మార్చి 30 (ప్రజాక్షేత్రం):** జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం.. అనంతరం ఆర్యవైశ్య సంఘ పెద్దలు, నాయకులు,వీర మహిళలు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వం, భావజాలం,సిద్ధాంతాలు నచ్చి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం తీసుకోవడం జరిగింది.అలాగే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమునుగు రవి అలాగే మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము ఆర్యవైశ్య సంఘం నాయకులకు జనసేన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ తెలుగు కొత్త సంవత్సరం అందరూ బాగుండాలి,మరెన్నో ఆరోగ్యకరమైన పండుగలు మనం అందరం కలిసికట్టుగా జరుపుకోవాలి.ఈ నూతన సంవత్సరం సందర్భంగా సుమారు 100 ఆర్యవైశ్య కుటుంబాలు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది, మనమందరం కలిసికట్టుగా జనసేన పార్టీని ముందుకు తీసుకు వెళ్తూ మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుకుంటున్నాను, కూటమి ప్రభుత్వం ద్వారా తొందరలో మన మండలం లో అన్న క్యాంటీన్ కూడా వస్తుంది ప్రతీ ఒక్క పేదవారికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం.అలాగే గత ఏ ప్రభుత్వాలు చెయ్యని విధంగా అభివృద్ధి , సంక్షేమము వైపు బాటలు వేయిస్తున్న సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి తో ఇది మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందుతూ ముందుకు వెళ్తున్నాం.కావున మన పోలవరం నియోజకవర్గం అభివృద్ధి కి 100 కి 200% నిత్యం నేను కృషి చేస్తూనే ఉంటాను.మీరుకూడా మన మండలం అభివృద్ధి లో పాల్పంచుకోవాలని అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు,మండల గ్రామస్తులు పాల్గొన్నారు.

## దక్షిణం ముస్లిం సోదరులకు రూ.28 వేలు రంజాన్ తోఫ అందజేసిన వాసుపల్లి



**విశాఖపట్నం,మార్చి 30(ప్రజాక్షేత్రం):** ఆశీలమెట్ట కార్యాలయంలో ఆదివారం ఉదయం 39 వ వార్డుకు చెందిన సలీం ఇబ్రహీం తో పాటు 14 ముస్లిం కుటుంబాలకు సొంత నిధులతో చేయూతనందించారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో దర్గా నిర్మాణంలో తాను కూడా కూలీలా పని చేశానన్నారు. దక్షిణ నియోజకవర్గం పుట్టి పెరిగిన ఊరు కావడంతో ఇక్కడి అత్యధికంగా ఉన్న ముస్లిం సోదరులతో తనది విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అంటే తమ సామాజిక వర్గం మత్స్యకారులతోపాటు ముస్లిం సోదరులు ఎంతో సహకరించారన్నారు. వారికోసం ప్రజా దర్బార్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి , ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన పథకాలు కానీ, సమస్యలు కానీ పరిష్కరించామన్నారు. షాదీఖానా కళ్యాణ మండపం నిర్మాణం,దర్గా అభివృద్ధిలో ఎమ్మెల్యేగా వారికి సేవలందించగలిగానన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి రంజాన్ రోజున విరమించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని వెల్లడించారు.ఎంతోమంది పేద ముస్లింలు కలిగిన తమ నియోజకవర్గం లో వారికి ఎప్పుడూ అండగా ఉంటానని వాసుపల్లి గణేష్కుమార్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కు కూటమి ప్రభుత్వం మద్దతు ఉపసంహరించాలని ముస్లిం సోదరులంతా రంజాన్ లో ప్రభుత్వం చేపట్టిన ఇఫ్తార్ విందును తిరస్కరించారన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా జిల్లా సెక్రెటరీ గురజారపు రవి,సౌత్ వార్డు అధ్యక్షులు 27 వ వార్డ్ నీలపు సర్వేశ్వర్ రెడ్డి,29 వ వార్డ్ పీతల వాసు,33వ వార్డ్ ముత్తాబత్తుల రమేష్,35 వ వార్డ్ ఆలూపన కనకా రెడ్డి,39వ వార్డ్ ముజుబ్ ఖాన్,మాజీ డైరెక్టర్ కనకలేశ్వరరావు,సౌత్ అనుబంధ సంఘాల అధ్యక్షులు తాడి రవితేజ, బేవార మహేష్,వాసుపల్లి బంగారమ్మ,బొండడ వెంకట రావు,ఆకుల శ్యాము,సూర్య నాయుడు,సుధా,కృష్ణ కుమార్,నవీన్గంగాధర్, మౌలిష్, కరుణాకర్ రెడ్డి, వినోద్,అరుగుల రాజు,కోట ఆనంద ప్రసాద్,గుమ్మడి చేంద్రమౌళి,పట్నల ఆనందరావు, సూర్య,మల్ల బుజ్జి,గంగాధర్,రంగాల రవి కుమార్,కుమారి, దుర్గ ప్రసాద్, లోకేష్,38 వార్డ్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరిలోవ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**విశాఖపట్నం,ఆరిలోవ,మార్చి 30(ప్రజాక్షేత్రం):** ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఆదివారం స్కిల్ డెవలప్మెంట్ వద్ద గల ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి జువెలరీ మార్ట్ భాగస్వామి,ఓం సాయిరాం క్యాటరింగ్ అధినేత కాకి గంగరాజు పాల్గొన్నారు.అనంతరం ఆరిలోవ జర్నలిస్టులకు స్వీట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. జర్నలిస్టులు అందరూ కలిసి ఐకమత్యంగా ఒక క్లబ్ ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని,జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆర్ ఏ పాత్రో, (లీడర్ పత్రిక) అధ్యక్షులు ప్రజా ప్రతినిధి పత్రిక ఎడిటర్ పి రామరాజు, ట్రెజరర్ కె భాస్కర్ కుమార్ , జాయింట్ సెక్రెటరీ ఆర్. కోటేశ్వరరావు,సన్నీ, భాస్కరరావు,కెల్లా ప్రసన్న, రవికుమార్,స్మార్ట్ వైజాగ్ పత్రిక సంపాదకులు కిషోర్, శ్రీను,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం జర్నలిస్టులకు రంజాన్ తోఫా అందజేసిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి



**అక్కయ్య పాలెం,మార్చి 30(ప్రజాక్షేత్రం):** విశాఖ నగరంలో సుదీర్ఘకాలం నుంచి జర్నలిజంలో సేవలు అందిస్తున్న 13 మంది ముస్లిం జర్నలిస్టులకు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు రంజాన్ తోఫా అందజేశారు.ఈ మేరకు ఆదివారం అక్కయ్య పాలెంలోని తన

**కార్యాలయము లో ఒక్కొక్కరికి**

రూ 2000 చొప్పున 13 మందికి 26000 నగదును శ్రీనుబాబు కానుక గా అందచేశారు..ఈ సందర్బంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గడచిన 12 ఏళ్లుగా ప్రతి ఏటా కూడా ముస్లిం జర్నలిస్ట్ లకు రంజాన్ తోఫాను అందజేయడం జరుగుతుందన్నారు.తన పరిధి మేరకు వారికి రంజాన్ తోఫా అందజేస్తూ వస్తున్నట్లు చెప్పారు.జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు. ఆరోగ్యంగా సుఖంగా ఉండాలన్నదే తన అభిమతమన్నారు.అలాగే జర్నలిస్ట్ లకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మరి కొంతమంది జర్నలిస్టులకు ఉగాది కానుకలను శ్రీనుబాబు అందజేశారు.అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.జర్నలిస్టులు సంక్షేమానికి తన వంతు నిరంతరం కృషి చేస్తామన్నారు.




## 202526 కార్యవర్గ ఉత్కంఠ పోరు ఎన్నికలలో ప్యానల్ నెంబర్ 2 పై పోటీ చేసిన వ్యక్తులు గెలుపు..

**ఏలూరు జిల్లా,మార్చి 30 (ప్రజాక్షేత్రం):** జంగారెడ్డి గూడెం అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా జి ఎస్ ఆర్ మూర్తి గెలుపొందారు. వైస్ ప్రెసిడెంట్ గా మేడేపల్లి నాగులు,జనరల్ సెక్రెటరీ గా విత్తనాల రాజు,జాయింట్ సెక్రటరీగా రాజు,ట్రైజరర్ గా మానీకల సూరిబాబు, లైబ్రరీ సెక్రెటరీ గా లతకుమారి గెలుపొందారు. మూర్తి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని మరి నాకు సహకరించిన సీనియర్ న్యాయవాదులకు జూనియర్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు...




# ఖమ్మం నగర క్రైస్తవులు ఫెలోషిప్ ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

- పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణానికి శాంతి చేకూరాలని క్యాండిల తో నిరసన

**ఖమ్మం మార్చి 30(ప్రజాక్షేత్రం):** ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి ఖమ్మం నగర క్రైస్తవులు ఫెలోషిప్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం కై శాంతియుత ర్యాలీ యస్ ఆర్ అండ్ బి జి యన్ ఆర్ డిగ్రీ కాలేజి గ్రౌండ్ లో క్రోవొత్తుల తో ఘన నివాళులతో ముగిసింది. ఈ ర్యాలీలో పాల్గొన్న దేవుని సేవకులు జకర్యా హన్మంతరావు , చల్ల గుండ్ల రమేష్ బాబు , ఆనంద్ , విజయ్ కుమార్ , యం యస్ డేవిడ్ , మాచర్ల శేఖర్ బాబు , తిమోతి, వేముల సత్యం, నెలాల బాలస్వామి, కృష్ణమోహన్, సంజీవరావు, ఫీటర్, విజయ్, యం యస్ చిన్ని డేవిడ్, పి రవికిరణ్, సురేష్, యం రాజు, వేణు మోజెస్ లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం పలు అనుమానాలకు తావిస్తోంది కావున రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోమ్ మంత్రి, డిజిపి పోలీస్ యంత్రాంగం తగు విచారణ చేసి నిందితుల ను కఠినంగా శిక్షించి ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ శాంతియుత ర్యాలీలో సుమారు రెండు వేల మంది సేవకులు, క్రైస్తవు లు, జ్యోతి, సుశీల, సేవకులు సైమన్, రాము , అభిషేక్, అశోక్, యోహాను, కిషోర్, పౌలు, మోషే, సామెల్, నెహేమ్యా, బాలస్వామి తదిత రులు పాల్గొన్నారు .

## కుక్కల నుంచి తప్పించుకోబోయి బావిలో పడ్డ వ్యక్తి..

# 3 రోజులు అక్కడే నరకయాతన!

- మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్ జిల్లాలో ఘటన
- బంధువుల గ్రామానికి వెళ్లిన యువకుడిని తరిమిన వీధి కుక్కలు
- వాటి నుంచి తప్పించుకునే క్రమంలో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలోని బావిలో పడ్డ వైనం
- 3రోజుల తర్వాత గ్రామస్థుల సాయంతో యువకుడిని కాపాడిన పోలీసులు




**మహారాష్ట్ర మార్చి 30(ప్రజాక్షేత్రం):** వీధి కుక్కల నుంచి తప్పించుకోబోయి ఓ యువకుడు నేలబావిలో పడి, అక్కడే మూడు రోజులు నరక యాతన అనుభవించిన ఘటన మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్ జిల్లాలో చోటుచేసుకుం ది. లోతైన బావి నుంచి బయటపడే మార్గం లేక మూడు రోజులపాటు అక్కడే ఉండిపోయాడు. చివరికి గ్రామస్థుల సాయంతో ప్రాణాలతో బయ టపడ్డాడు. వివరాల్లోకి వెళితే... సందీప్ (32) అనే యువకుడు పిశోర్‌లోని తన బంధువుల ఇంటికి వెళ్లాడు. అయితే, బంధువుల గ్రామానికి చేరుకోగానే అతడిని కుక్కలు వెంబడించాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో భయంతో పరుగు అందుకున్న సందీప్ నిర్మానుష్యంగా ఉన్న ఓ నేలబావిలో పడిపోయాడు. లోతైన ఆ బావి నుంచి ఎంత అరిచినా అతడి కేకలు ఎవరికీ వినిపించలేదు. దాంతో మూడు రోజులు అక్కడే ఉండిపోయాడు. ఈ క్రమంలో కొంతమంది పిల్లలు ఆడుకుంటూ ఆ బావి దగ్గరికి వెళ్లారు. ఆ సమయంలో సందీప్ వారి కంటబడ్డాడు. దాంతో వెంటనే వెళ్లి గ్రామస్థులకు విషయం చెప్పారు. గ్రామస్థుల సమాచారంతో బావివద్దకు చేరుకు న్న పోలీసులు పొడవాటి తాడుకు ఓ టైరును కట్టి బావిలోకి వదిలారు. దాని సాయంతో సందీప్‌ను బయటకు తీశారు.



## లక్కారం కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం.

**ముత్తారం,మార్చి30(ప్రజాక్షేత్రం):** ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఉగాది పర్వదినా న్ని పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయంలో శ్రీనివాసచారి పురోహితులచే పంచాంగ శ్రవణం నిర్వహించారు.అనంతరం భక్తులకు బూరెలు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,రమేష్,సారయ్య, రాజేశం,రాకేష్,రూపేష్,బుచ్చయ్య,మధునయ్య, రమేష్ బాబు,కుమార్,రాజ్ కుమార్,నాగరాజు, రాజయ్య,నరేష్,శ్రీనివాస్,సంతోష్,రాజబాబు,అ శోక్,చంద్రయ్య లతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లక్కారం కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం.

**ముత్తారం,మార్చి30(ప్రజాక్షేత్రం):** ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఉగాది పర్వదినా న్ని పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయంలో శ్రీనివాసచారి పురోహితులచే పంచాంగ శ్రవణం నిర్వహించారు.అనంతరం భక్తులకు బూరెలు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,రమేష్,సారయ్య, రాజేశం,రాకేష్,రూపేష్,బుచ్చయ్య,మధునయ్య, రమేష్ బాబు,కుమార్,రాజ్ కుమార్,నాగరాజు, రాజయ్య,నరేష్,శ్రీనివాస్,సంతోష్,రాజబాబు,అ శోక్,చంద్రయ్య లతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టి జే ఎఫ్ మరో అద్భుత విజయం

- అంబరాన్నంటిన ఉగాది సంబరాలు
- అలరించిన చిన్నారుల నృత్యాలు
- పలువురు జర్నలిస్టులకు పురస్కారాల ప్రధానం
- నిర్వాహకులకు అతిధుల ప్రశంసలు
- జర్నలిస్ట్ లకు నిరంతరం తోడు
- రెండు తెలుగు రాష్ట్రాల్లో దూసుకుపోతున్న టి జే ఎఫ్

**విశాఖపట్నం,మార్చి 30(ప్రజాక్షేత్రం):** తెలుగు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం విశాఖలో ని ర్వహించిన ఉగాది సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకు అద్భు తంగా నిర్వహించారు.ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు పి. ఈశ్వర చౌదరి అండ్ టీం ఆధ్వర్యంలో అత్యద్భు తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.చక్కటి హావభా వాలతో సంగీతానికి తగినట్లు నృత్య భంగములతో అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సంతోషంతో ఇంటికి తిరిగి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులను అతిధుల చేతుల మీదుగా సత్కరించడం శుభ పరిణామం. తెలుగు జర్నలిస్ట్ ఫోరం సభ్యులు అందరూ సమన్వ యంతో కలిసిమెలిసి పనిచేస్తూ కార్యక్రమం విజయ వంతానికి కృషి చేశారు.ఈ సందర్భంగా అతిధులు నిర్వాహకులను ప్రశంసించారు.తెలుగు జర్నలిస్ట్ ఫోరమ్ ప్రారంభించిన అనంతకాలంలోనే జర్నలి స్టుల సంక్షేమానికి ఎన్నో మంచి కార్యక్రమాలను ని ర్వహిస్తూ వస్తున్నారు.ఫోరం ప్రతినిధులు ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా,నిక్కచ్చిగా, నిజాయితీగా పని చేస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చే స్తున్నారు.ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ ఫోరంలో మెంబర్ గా కొనసాగడం చాలా సంతోషంగా ఉందని తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు.కనీ వినీ ఎరుగని రీతిలో ఉగాది సంబరాలను నిర్వహించిన తీరే ఫోరం యొక్క పారదర్శకతను తెలియజేస్తుంది. మరొకసారి ఈ కార్యక్రమ నిర్వహకులందరికీ మన స్ఫూర్తిగా అభినందనలు.



## మంత్రికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చొప్పరి సదానందం.

**ముత్తారం,మార్చి30(ప్రజాక్షేత్రం):** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ఐటీ,పరి శ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు,ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం కలిశాడు. ధన్వాడలోని మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించి మంత్రికి ఉగాది శుభాకాంక్షలు తెలిపాడు.



## నూతన విశ్వావసు సంవత్సరంలో

# ప్రజలందరికీ మంచి జరగాలి.

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.
- పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే.

**పెద్దపల్లి,మార్చి30(ప్రజాక్షేత్రం):** నూతన విశ్వావసు నామ ఉగాది సంవ త్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అకాక్షించారు.విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను పుర స్కరించుకొని తెలుగు నూతన సంవత్సర సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేద పండితులతో నూతన పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు.పంచాంగ శ్రవణ కార్యక్రమంలో అర్చకులు నూతన పంచాంగాన్ని పఠించి పలు రాశుల ప్రభావాలను వివరించారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు ఉగాది పచ్చ డిని మరియు ఉగాది పండుగ ప్రత్యేకమైన బక్షాలను వితరణ చేసి నియోజకవర్గ ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు,కొండపాక శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్లు,మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,తదిత రులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి లో కాషాయ జెండా ఆవిష్కరణ



**శంకర్ పల్లి మార్చి 30(ప్రజాక్షేత్రం ):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రం లోని ప్రధాన చౌరస్తాలో హిందూ బంధువు లంతా కలిసి ప్రధాన అర్చకులు రాజేశ్వరి జోషి ఆధ్వర్యంలో కాషాయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఒకరికొకరు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై కాషాయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## సొంత గ్రామం ధన్వాడలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు.

- తన వ్యవసాయ క్షేత్రంలో నాగలి పట్టిన మంత్రి.
- అనంతరం కాటారంలో సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం.



**మంథని,మార్చి30(ప్రజాక్షేత్రం):** విశ్వావసు ఉగాది సందర్భంగా స్వగ్రామమైన మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భం గా తన వ్యవసాయ క్షేత్రంలో అలంకరించిన దుక్కిటి ఎడ్లను పూజించి పలుగు నాగలి పట్టి సాగుబాటు చేశారు.ముందుగా దత్తాత్రేయ స్వామి ఆవరణలో ప్రత్యేక పూజ నిర్వహించి ఆవులకు అన్నదానం చేశారు.అనంతరం కాటారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాలు మూడో కన్నుగా ఉపయోగంలోకి వస్తుందని అన్నారు.గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలు బిగించి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని,అందుకు దాతలు ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించా లని కోరారు.పోలీసులు ఎప్పుడూ అలర్ట్ గా ఉండి డ్రగ్,మత్తు సేవించే వారిపై,బెట్టింగ్ యాప్ లపై,ఇసుక లారీల అతివే గంపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.శాంతి భద్రతల విషయంలో వెనకాడే ప్రసక్తే లేదని సూచించారు.మంత్రి వెంట జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,కాటారం సీఐ రంజిత్ రావుతో పాటు పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



## ఏలూరు గిరిజన భవన్ లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**ఏలూరుజిల్లా,మార్చి 30 (ప్రజాక్షేత్రం):** ఏలూరు గిరిజన్ భవన్ లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా జడ్పీ చైర్ పర్సన్ వారు ఉగాది పచ్చడిని స్వీకరించారు.పండితులు పంచాగ శ్రవణం చేశారు.ఈ వేడుకల్లో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,జిల్లా అధికారు లు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు.

**పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్.**



**గోదావరిఖని,మార్చి30(ప్రజాక్షేత్రం):** గోదావరిఖని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గ ప్రజలకు మరియు రెడ్డి సంఘం నాయకులకు ప్రతి ఒక్కరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

## మోడీ అప్రజా స్వామీక విధానంపై కాంగ్రెస్ పోరుబాట.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 30(ప్రజాక్షేత్రం):** రాజ్యాంగంపై బిజెపి దాడి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ దీన్ని పూర్తిగా ఖండిస్తుందని రాష్ట్ర టీపీసీసీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్ అలీ తీవ్రంగా ఖండించారు. ఆయన ప్రజాక్షేత్రం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ,ఇంటికి జై బాపు, జై భీమ్, జై సంవి ధానాన్ని, ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ఇటీవల గాంధీభవన్ లో మైనార్టీ యువకులతో కలిసి అశ్వక్ అలీ మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, పాలన అప్రజా స్వా మికంగా కొనసాగుతుందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగం అంబేద్కర్ పై హోంమంత్రి అమిత్ షా సహా బిజెపి చేస్తున్న అంతర్గత దాడి దేశాన్ని ముక్కలు చేసే కుట్ర పై అగ్రనాయకత్వం దేశవ్యాప్తంగా ఓ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం, కుల గణన చేసి తెలంగాణలో రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, సీఎం రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా ని లిచారని అశ్వక్ అలీ, పేర్కొన్నారు. స్వాతంత్ర జాతి పితామహుడు,డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ ని దేశం మరిచి పోయేలా బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని అశ్వక్ అలీ తీవ్రంగా ఖండించారు. పేదలకు, బడుగు, బల హీనవర్గాలకు రాజకీయ సామాజిక అవకాశాలు కల్పించిన భారత రాజ్యాంగంపై బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తున్న అంతర్గత దాడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానపరిచేల కేంద్ర హోం మంత్రి అమిత్ షా వాక్యాలను అశ్వక్ అలీ ఖండిస్తూ భారత కాంగ్రెస్ అధ్య క్షులుగా గాంధీని వందేళ్ళ స్ఫూర్తిని కొనసాగించాలని జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్, అభియాన్, దేశవ్యా ప్తంగా కొనసాగించాలని కాంగ్రెస్ నాయకత్వం ఆదేశాలను పకడ్బం ధించే అమలు చేస్తామని అశ్వక్ అలీ ధీమా వ్యక్తం చేశారు.



## విశ్వావసు నామ సంవత్సరంలో విజయాలే వరించాలి.

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.
- రాజగృహాలో సర్వమతస్తులతో ఉగాది వేడుకలు.

**మంథని,మార్చి30(ప్రజాక్షేత్రం):** శ్రీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికి విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు.ఉగాది పర్వదినం సందర్భంగా మంథని పట్ట ణంలోని రాజగృహాలో హిందు,ము స్లిం,క్రైస్తవ సోదరులతో ఉగాది వేడుక లను జరుపుకున్నారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులు షడ్రు చుల ఉగాది పచ్చడిని అందరికి అం దజేశారు.ఆనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కు లాలు,మతాల ప్రజలకు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవా లని ఆయన కోరారు.శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో మంథని నియోజకవర్గం ప్రజలందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు.నియోజకవ ర్గంలోని రైతులకు సరిపడా సాగునీరు అంది పంటలు సంవృద్ధిగా పండేలా భగవంతుడి సాకారం అందాలన్నారు .ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల కు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## బీఆర్ఎస్ పార్టీ లో చేరిన శంకర్ పల్లి బిఎస్పీ పార్టీ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్


**శంకర్ పల్లి మార్చి 30(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మండలం అంతప్పగూడ గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మాజీ మండల అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీష్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయ్ ఆర్య క్షత్రియ సమక్షంలో బిఆర్ఎస్పార్టీ లో చేశారు.ఈ సందర్భంగా బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే సాధ్యమైంది. రాబోయే ఎన్నికల్లో ఈ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం అనివార్యం" అని విశ్వాసం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, కాళేశ్వరం ప్రాజెక్ట్, దళిత బంధు, కంటి వెలుగు, మిషన్ భగీరథ వంటి పథకాలు తెలంగాణ ప్రజల జీవితాలలో మార్పును తీసుకువచ్చాయని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ నాయకత్వంతో కలిసి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను స్వీకరిస్తానని రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘనవిజయాన్ని సాధించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, బిఆర్ఎస్ ను కొనసాగించడానికి ప్రజలు మద్దతుగా నిలవాలని బాల్ రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు.



## ఆదివరహ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

**మంథని,మార్చి30(ప్రజాక్షేత్రం)**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరహా స్వామి వారిని ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.పెద్దపల్లి కి చెందిన వెన్నెల శ్రావ్యదినేష్ లు ఏర్పాటు చేసిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమాన్ని పుట్ట మధూకర్ చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో,పాడిపంటలతో,సుఖ సంతోషాలతో,సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ స్వామివారిని వేడుకున్నానని తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో పుట్ట మధూకర్ వెంట మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెడికల్ షాపుల్లో అంతలేని అవినీతి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 30(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా పరిధిలోని మెడికల్ షాపుల్లో అంతులేని అవినీతి చోటు చేసు చేసుకుంది. దీంతో మెడికల్ షాప్ యజమానులు, రెండు చేతులు సంపాదిస్తున్నారు, ఎమ్మార్పీ రేట్ కన్నా ప్రజల వద్ద డబ్బులు ఎక్కువగా వసూలు చేస్తున్నప్పటికీ, ఈ మెడికల్ షాపులపై పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలు తీవ్రంగా మెడికల్ షాప్ లా యాజమాన్యాలపై ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. ఒక పారాసెటమాల్ టాబ్లెట్, మూడు రూపాయలకు డోలో టాబ్లెట్, నాలుగు నాలుగు, రూపాయలకు విక్రయిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు మెడికల్ షాప్ లో యజమానులపై విమర్శలు గుప్పిస్తున్నారు. ముసలి వారి నుండి చిన్న పెద్ద తేడా లేకుండా డాక్టర్ల కన్సల్ట్ ఉండడం వల్ల డాక్టర్ రోగానికి సంబంధించిన టాబ్లెట్ పేద ప్రజలను మెడికల్ షాప్ యజమానులు చాలా మోసలకు గురి చేస్తున్నారని వారిపై మండిపడుతున్నారు. అసలు వీరు మెడికల్ షాప్ లపై పర్యవేక్షణ లేదా, ఉంటే ఈ విధంగా డబ్బులు ఎందుకు వసూలు చేస్తారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మెడికల్ షాపులు యజమానులు విచ్చలవిడిగా డబ్బులు సంపాదిస్తున్నప్పటికీ వీరిపై పర్యవేక్షణ తక్షణమే చర్యలు తీసుకోవాలని మారుమూల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూరు (ప్రజాక్షేత్రం):** మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామంలోని కోదండ రామాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆలయ అర్చకులు నమిలికొండ రఘురామాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. అర్చకులు అన్ని రాశుల వారి జాతక ఫలాలను చెప్పారు. అంతకు ముందు తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండ



లాధ్యక్షుడు నందగిరి రవి, కాంగ్రెస్ నాయకులు టైగర్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, రామిడి తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, తోట శ్రీనివాస్ పటేల్, నాగిశెట్టి రాజయ్య, వాల అంజుత్ రావు, మాడ తిరుపతి రెడ్డి, మీస సత్యనారాయణ, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు రవీందర్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, తమ్మిశెట్టి రాజేష్, కానిగంటి మల్లిఖార్జున్, రాపాక సుభాష్, దూలం దేవేంద్ర, దూలం వీరస్వామి, మాడ కిషోర్ రెడ్డి, రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

- హెచ్‌సీయూ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల ఆందోళన
- చెట్లు తొలగింపుతో మరింత ఉద్రిక్తత
- నిరసనకారుల అరెస్టులను ఖండించిన ఎస్ఎఫ్ఐ
- హెచ్‌సీయూ భూములు వర్సిటీకే వినియోగించాలని విద్యార్థుల విజ్ఞప్తి



**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళనలు తీవ్రరూపుదాల్చుతున్నాయి. వేలాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిన్నటి నుంచి నిరసన తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో, ఇవాళ విశ్వవిద్యాలయం ఆవరణలో చెట్లను తొలగించడానికి ప్రభుత్వం పూనుకోవడంతో వివాదం మరింత ముదిరింది. ఆదివారం కూడా హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. చెట్లను తొలగించేందుకు అధికారులు తీసుకువచ్చిన జేసీబీలను విద్యార్థులు అడ్డుకున్నారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థుల అరెస్టులను తెలంగాణ ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. అహంకార పూరితంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే విద్యార్థులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. యూనివర్సిటీకి చెందిన సుమారు 500 ఎకరాల భూమిని గత 50 ఏళ్లలో వివిధ కారణాలతో ప్రభుత్వం వెనక్కి తీసుకుందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. మొదట్లో 2,300 ఎకరాలలో హెచ్‌సీయూ ఉండగా, ప్రస్తుతం యూజీసీ లెక్కల ప్రకారం 1800 ఎకరాలు మాత్రమే ఉందని వారు పేర్కొంటున్నారు. తాజాగా, టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలను వేలం వేయడానికి ప్రభుత్వం నిర్ణయించడంతో విద్యార్థులు, సిబ్బంది ఆందోళన బాట పట్టారు. అయితే, ఈ స్థలం హెచ్‌సీయూకు చెందదని, కోర్టు తీర్పు మేరకే అభివృద్ధి కోసం 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి అప్పగించామని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్ బాబులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని, హెచ్‌సీయూ భూములు వర్సిటీ అవసరాలకే వినియోగించేలా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.



## ప్రజలందరికీ ఈ ఏడాది సుఖ సంతోషాలు కలగాలి

**కరీంనగర్ ముఖరంపుర (ప్రజాక్షేత్రం):** కుటుంబ సమేతంగా యజ్ఞ వరాహ స్వామిని దర్శించుకున్న మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. సాయంత్రం వేళ స్వామివారిని దర్శించుకున్న అనంతరం అక్కడే జరిగిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సుఖ సంతోషాలతో ఉంటేనే అభివృద్ధి అనేది జరుగుతుందని అందుకే ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు కలగాలని యజ్ఞ వరాహ స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.




## సీఎంతో కలిసి ఉగాది పంచాంగంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ మరియు దేవాదాయ ధర్మా దాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలు మరియు పంచాంగ శ్రవణ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## నేను, నా భార్య... పిల్లలు వద్దనుకోవడానికి కారణం ఇదే: హరీశ్ శంకర్

- తమది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ అన్న హరీశ్ శంకర్
- ఎన్నో బాధ్యతలతో అలసిపోయానని వ్యాఖ్య
- మళ్లీ అలాంటి బాధ్యతలు వద్దనే పిల్లలు వద్దనుకున్నామన్న హరీశ్



**హైదరాబాద్ మార్చి 30(ప్రజాక్షేత్రం):** టాలీవుడ్ లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్లలో ఒకరైన హరీశ్ శంకర్ ఈ మధ్య తీసిన రెండు సినిమాలు పరాజయం పొందినప్పటికీ... ఆయన క్రేజ్ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ తో ఆయన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తాను, తన భార్య స్నిగ్ధ... పిల్లలు వద్దనుకున్నామని హరీశ్ శంకర్ తెలిపారు. తమది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ అని... తన చెల్లెలికి పెళ్లి చేయాలి, తమ్ముడిని సెటిల్ చేయాలి వంటి ఎన్నో బాధ్యతలు ఉండేవని చెప్పారు. ఈ బాధ్యతను నెరవేర్చడంలో తన భార్య తనకు ఎంతో సహకారం అందించిందని తెలిపారు. వీటితోనే తాను పూర్తిగా అలిసిపోయానని... మళ్లీ అలాంటి బాధ్యతలు వద్దనుకున్నామని తెలిపారు. పిల్లలు ఉంటే స్వార్థంగా తయారవుతామని... అన్నిటికీ అడ్జస్ట్ అయి బతకాల్సి ఉంటుందని చెప్పారు. అందుకే తాము పిల్లలు వద్దనుకున్నామని తెలిపారు.

## నీ ఓపికకు ఓ దండం.. 50వ ఏట 14వ బిడ్డకు జన్మనిచ్చిన మహిళ




**ఉత్తరప్రదేశ్ మార్చి 30(ప్రజాక్షేత్రం):** మాతృత్వం ఆడవారికి లభించిన గొప్ప వరం అని చెబుతారు. అమ్మవ్వడంలోనే ఆడదాని జీవతానికి సార్థకత ఉంది అంటారు. ఒకప్పుడు ముగ్గురు, నలుగురేసి పిల్లలను కనేవారు. అయితే మారుతున్న కాలం, పరిస్థితులు, ఖర్చులను దృష్టిలో ఉంచుకుని.. ఈ కాలం దంపతులు ఒక్కరు ముద్దు లేదంటే అసలే వద్దు అంటున్నారు. మరి కొందరికేమో.. పిల్లలంటే ఎంత ప్రేమ ఉన్నా.. అనేక కారణాల వల్ల తల్లిదండ్రులు అయ్యే అదృష్టం లేక.. ఆస్పత్రుల చుట్టూ తిరగుతున్నారు. ఒక్క బిడ్డను కనడానికి ఇష్టం లేని వారి గురించి.. లేక ఒక్క బిడ్డ కూడా పుట్టని వారి గురించి మనకు తెలుసు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే మహిళ.. మాత్రం చాలా ప్రత్యేకం.. ఎందుకంటే ఆమె ఒక్కరు, ఇద్దరు కాదు ఏకంగా 14 మంది పిల్లలకు జన్మనిచ్చింది. తాజాగా తన 50వ ఏట 14వ బిడ్డకు జన్మనిచ్చి వార్తల్లో నిలిచింది. ఆ వివరాలు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకుంది. హాపూర్ జిల్లా, మోహల్లా బజరంగ్‌పూర్‌కు చెందిన ఇమాముద్దిన్ అనే వ్యక్తి భార్య గుడియా.. తన 50 వ ఏట 14వ బిడ్డకు జన్మనిచ్చింది. పురిటినొప్పులతో బాధపడుతున్న ఆమెను ముందుగా పిల్ఖువా సీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడి డాక్టర్ల సూచన మేరకు గుడియాను మేరఠ్ ఆస్పత్రికి తరలించారు. అయితే మార్గమధ్యలోనే గుడియాకు నొప్పులు ఎక్కువయ్యాయి. ఆమె పరిస్థితి విషమించింది. దాంతో అంబులెన్స్ సిబ్బంది.. వాహనాన్ని పక్కకు ఆపి.. గుడియాకు డెలివరీ చేశారు. ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆ తర్వాత అంబులన్స్ సిబ్బంది.. గుడియా, అప్పుడే పుట్టిన పసికందును ఆస్పత్రికి తరలించారు. ఆమెను పరిశీలించిన వైద్యులు.. ప్రస్తుతం తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు ప్రకటించారు. అయితే తనకు 14 మంది బిడ్డలు అనే విషయాన్ని గుడియా ఖండించింది. తనకు 9 మంది మాత్రమే సంతానం ఉన్నారని.. వారిలో నలుగురు మగపిల్లలు కాగా.. మిగతా ఐదుగురు ఆడపిల్లలు అని తెలిపింది గుడియా. అయితే మరో నలుగురు పిల్లలు చనిపోయారని చెప్పుకొచ్చింది. ఈవిషయంపై మీరఠ్ ఆస్పత్రిలో గుడయాకు వైద్యం అందించిన డాక్టర్ స్పందిస్తూ.. గుడియా తన 14వ బిడ్డకు జన్మనిచ్చింది అనేది అక్షరాల నిజమని తెలిపింది. ఆమెకు ఇది 14వ డెలివరీ అని ప్రకటించింది.



## బోనమెత్తిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.

**పెద్దపల్లి,మార్చి30(ప్రజాక్షేత్రం):**

పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లి జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామాలల్లో శ్రీ.మల్లికార్జున స్వామి పట్నాల మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై బోనం ఎత్తుకున్నారు.అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యాదవ సంఘం నాయకులు,గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## కొండకల్ హనుమాన్ ఆలయంలో ఉగాది ఉత్సవం

**శంకర్ పల్లి మార్చి 30(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల హర్షధ్వానాల మధ్య ఆలయ ప్రాంగణంలో సుమారు వంద మంది కలిసి భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయ పరిసరం భక్తిమయంగా మారింది. పూజా కార్యక్రమాల అనంతరం పండితులు విశ్వా వసు నామ సంవత్సర పంచాంగాన్ని వివరించడంతో పాటు రాశి ఫలాలను భక్తులకు తెలియజేశారు. ఉగాది నూతన సంవత్సర ఆరంభం కావడంతో భవిష్యత్ సంవత్సరానికి సంబంధించిన విశేషాలను పంచారు. హనుమాన్ చాలీసా పవిత్రమైన స్తోత్రంగా, భక్తి, త్యాగం, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది. దీనిని పారాయణం చేయడం వల్ల భక్తుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. హనుమాన్ భక్తుడైన తులసీదాస్ రాసిన ఈ 40 శ్లోకాల గ్రంథం భక్తి మార్గంలో ఓ శక్తివంతమైన సాధనం. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల గృహశాంతి కలుగుతుంది, అశుభ ప్రభావాలు తొలగిపోతాయి, భయాన్ని దూరం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ప్రత్యేకంగా మంగళ, శనివారాలలో దీనిని పారాయణం చేస్తే శని దోషం నివారణ అవుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ, "హనుమంతుడు భక్తికి, బలానికి, భద్రతకు ప్రతీక. ఆయన చరిత్ర మనకు అంకిత భావాన్ని నేర్పుతుంది. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల శక్తి, సమాధానం, అశాంతిని తొలగించే శక్తి లభిస్తాయి. జీవితంలో ఎలాంటి సమస్యలను అయినా ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని హనుమంతుడి కృపతో పొందవచ్చు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, హనుమాన్ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# మహేష్‌ను డైరెక్ట్ చేయడానికి హాలీవుడ్ దర్శకుడు..!



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం "SSMB29" అనే సినిమాలో నటిస్తున్నాడు. దర్శక ధీరుడు రాజమౌళి తీస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. 1500 కోట్లుతో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. అయితే ఈ సినిమా తరువాత మహేష్ బాబు ఏ డైరెక్టర్‌తో సినిమా తీస్తాడు అని అందరిలోనూ ఆసక్తి నెలకొంది.ఈ క్రమంలో అందరి అంచనాలు తలకిందులు చేస్తూ ఫేమస్ హాలీవుడ్ డైరెక్టర్‌తో మహేష్ సినిమా చేయబోతున్నాడు అని సమాచారం. "ఇంట్రస్టెల్లార్", "ఇన్సెప్షన్", "టెనెట్" వంటి అద్భుతమైన సినిమా తీసిన క్రిస్టాఫర్ నొలన్ మహేష్ బాబుతో సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నాడు అని సినీ వర్గాల్లో టాక్ నడుస్తుంది.క్రిస్టాఫర్ నొలన్ కి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. అయితే మహేష్ బాబుకి కూడా ఇండియా మొత్తం ఫ్యాన్స్ ఉన్నారు. మహేష్ కట్ అవుట్ చూస్తే హాలీవుడ్ హీరోలకు మించి ఉంటుంది. అయితే క్రిస్టాఫర్ నొలన్ ఇండియా బ్యాక్ డ్రాప్ లో ఒక సైన్స్ ఫిక్షన్ కథ రాశాడు. అయితే ఆ కథ కోసం ఇండియా హీరోని ఎంపిక చేసాడని తెలుస్తుంది. ఈ సినిమా కథకు మహేష్ బాబు సరిపోతాడు అని భావించిన క్రిస్టాఫర్ నొలన్ మహేష్ ను ఒకే చేసాడు. ఆల్రెడీ మహేష్ బాబుతో కథ చర్చలు కూడా పూర్తి అయ్యాయని సమాచారం. ప్రస్తుతం రాజమౌళి సినిమాని ఈ ఏడాదిలోనే పూర్తి చేసి ఆ సినిమా షూటింగ్ లో మహేష్ బిజీ కాబోతున్నాడు. ఈ సినిమాతో మహేష్ బాబు ప్రపంచవ్యాప్తంగా తన సత్త ఏంటో చూపించబోతున్నాడు. ఈ వార్త విని మహేష్ ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీగా ఉన్నారు.

# రీఎంట్రీ ఇస్తానంటే వద్దన్నారు



జెనీలియా.. ఈ పేరు అందరికీ సుపరిచితమే. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ హోదాలో ఉన్న అమ్మడు పెళ్ళి తర్వాత సైలెంట్ అయింది. పెళ్ళి తర్వాత జెనీలియా చాలా తక్కువ సినిమాల్లోనే కనిపించింది. దాదాపు 10 సంవత్సరాల గ్యాప్ తర్వాత తాజాగా 'వేద్' అనే సినిమాలో కనిపించింది. ఈ సినిమాతో హిట్ కూడా అందుకుంది. అయితే సెకండ్ ఇన్నింగ్స్‌ను జెనీలియా ఎందుకు ఇంత లేట్‌గా స్టార్ట్ చేశారు అన్నది హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న జెనీలియా.. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పింది. కమ్ బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నా.. వద్దన్నారని, తెలిసిన వాళ్లు కూడా ప్రోత్సహించలేదని చెప్పింది. అప్పుడు తాను ఎంతో బాధపడ్డానని, సమయంలో తనను కొందరు అన్న మాటలు ఇప్పటికీ మర్చిపోలేనని బాధపడింది."కెరీర్ పరంగా సక్సెస్ లేదా ఫెయిల్యూర్‌కు నేను ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వను. జయాపజయాలు మన జీవితంలో భాగమే. కాబట్టి, వాటి కంటే కూడా, మనం ఎలా జీవితాన్ని కొనసాగిస్తున్నామనేది ముఖ్యం. ఒక నటిగా దాదాపు ఆరు భాషల్లో పనిచేశా. పిల్లలు పుట్టిన తర్వాత యాక్టింగ్‌కు దూరం కావాలనిపించింది. ఇటీవల తిరిగి కమ్ బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నప్పుడు తెలిసిన వాళ్లెవరూ ప్రోత్సహించలేదు. 'పదేళ్ల తర్వాత తిరిగి సినిమాల్లోకి వస్తున్నావా? ఇది ఏమాత్రం వర్కౌట్ కాదు' అని నిరాశ పరిచారు. ధైర్యం చేసి సినిమాల్లోకి తిరిగి వచ్చా. రితేశ్‌తో కలిసి నటించిన 'వేద్' మంచి విజయాన్ని అందుకుంది. కాబట్టి అన్ని విషయాల్లో ఇతరులను నమ్మడానికి లేదు" అని జెనీలియా చెప్పారు. ఈ పదేళ్ల కాలంలో తన గురించి, పిల్లలు, కుటుంబం గురించి మాత్రమే తాను ఎక్కువగా దృష్టి పెట్టానని వివరించారు.

# ఆ సినిమాలకు అంత పెద్ద సక్సెస్ వస్తుందనుకోలేదు



హ్యాపిడేస్ చిత్రాలకు అంతపెద్ద సక్సెస్ వస్తుందని అప్పట్లో తాను ఊహించలేదని నటి తమన్నా అన్నారు. ఆమె కీలక పాత్రలో దర్శకుడు అశోక్ తేజ తెరకెక్కించిన చిత్రం 'ఓదెల2' (ODELA 2). సంపత్ నంది కథా రచయిత. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహా, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీ ఏప్రిల్ 17న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో శనివారం చిత్రబృందాన్ని ప్రముఖ యాంకర్ సుమ ఇంటర్వ్యూ చేశారు.



నేషనల్ క్రష్ రష్మిక మందానా.. ప్రస్తుతం బాలీవుడ్‌లో గోల్డెన్ లెగ్‌గా మారిపోయింది. అమ్మడు సినిమాలో ఉందంటే చాలు ఆ సినిమా హిట్ అని బీటౌమ్ నమ్మేస్తోంది. ఈ క్రమంలో రష్మిక తాజాగా నటించిన సినిమా 'సికిందర్'పై అందరి ఫోకస్ ఉంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్నా.. ఈ సినిమా రష్మిక వల్లే హిట్ అవుతుందని అంతా అనుకుంటున్నారు. అయితే ఈ సినిమా అన్ని పనులు ముగించుకుని రంజాన్ సందర్భంగా ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగానే మూవీ ప్రమోషన్స్‌లో సల్మాన్ ఖాన్, రష్మిక కలిసి షుషారుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రష్మిక ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. తాను ప్రతి సవాల్‌ను స్వీకరిస్తానని చెప్పారు. "ఛాలెంజెస్‌ను చూసి పారిపోను. 'మీ ఎంపికలే మిమ్మల్ని నటుడి నుంచి స్టార్‌గా వేరు చేస్తాయి' అని ఓ పుస్తకంలో చదివాను. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయాలనుకోవడం నా ఛాయిస్. కన్నడ, తెలుగు, తమిళ, హిందీలో చేశా. రాబోయే రోజుల్లో మలయాళంలోనూ చేయాలనుంది. ఆ అవకాశం కూడా వస్తుందని ఆశిస్తున్నా. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలన్నీ నా సొంత నిర్ణయాలే. నాకెవరి నుంచి సూచనలు, సలహాలు లేవు. కూర్గ్ నుంచి కన్నడ పరిశ్రమకు వచ్చి, అక్కడ తొలి అవకాశాన్ని అందుకున్నాను, ఆ తర్వాత తమిళ, హిందీ భాషల్లో నటించాను అదే సమయంలో వారెవరూ నాకు తెలియదు. నా జీవితం నాదే. ఈ నిర్ణయాల వల్ల రేపు ఏం జరిగినా దానికి పూర్తి బాధ్యత కూడా నాదే. ఇక పోటీ అంటారా? దానితో నాకు సంబంధం లేదు. ప్రతి ఒక్కరూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లడమే" అని రష్మిక అభిప్రాయపడ్డారు.

# ప్రతి ఒక్కటీ నా సొంత నిర్ణయమే

# 'కోర్ట్' చిత్రబృందాన్ని అభినందించిన చిరంజీవి



నటుడు నాని సమర్పణలో హర్ష్ రోషన్, శ్రీదేవి, ప్రియదర్శి, శివాజీ కీలక పాత్రలు పోషించిన సినిమా కోర్ట్. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ చిత్రబృందాన్ని మెగాస్టార్ చిరంజీవి అభినందించారు. నటీనటులు, దర్శకుడిని ఇంటికి పిలిచి సత్కరించారు. వారితో ఫొటోలు దిగి సందడి చేశారు.

PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070. PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459, EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330